



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

తెలుగు దినపత్రిక

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం, 26 డిసెంబర్ 2023 | 8 పేజీలు


## నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారం






2 లో


- ఫైనాన్స్ దందాని అరికట్టేదెవరు...?
- బోథ్ నియోజకవర్గంలో జోరుగా ఫైనాన్స్ వ్యాపారం
- ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ ఫైనాన్స్ దందా
- చిట్టి వ్యాపారాలతో చితికి పోతున్న అమాయక ప్రజలు
- దూరప్రాంతాల నుంచి వచ్చి రాత్రుల్లో ఫైనాన్స్ వసూళ్లు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

## మంత్రికి స్వాగతం పలికిన ఆడే గజేందర్




## దేవాపూర్‌పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ సదయ్య

**బెల్లంపల్లి డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది తరువాత పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు పోలీస్ సిబ్బంది




నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ. ఆంజనేయులు వివరించారు. అనంతరం ఏసీపీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. పెట్టి కేసులకు కోర్టు ద్వారా పర్మిషన్ పొందిన తర్వాత చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు, అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలి అని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో గల చర్చిలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సోమవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చిలో క్రైస్తవ సహోదరులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాటలు పాడుతూ ప్రార్థనలు చేశారు. చర్చిలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవులతో కలిసి చర్చిలో కేక్ కట్ చేశారు. చర్చి ఫాదర్ చంటి సోలమన్ రాజ్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార గంగారెడ్డి, మేకల అశోక్, సోన్నపేట గంగారెడ్డి, మేకల మల్లేష్, గంట శ్రీను, సంత సాయరెడ్డి, పెసరి గణేష్, కాల్వ సాయి, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## బెంబర్ గ్రామానికి చేరుకున్న శ్రీరాముని అక్షింతలు

**తానూర్,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

అయోధ్య శ్రీరాములవారి అక్షింతలు తానూర్ మండలంలోని బెంబర్ గ్రామానికి చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండు,శ్రీనివాస్,రాములు బాలాజి,డాక్టర్ సూర్యకాంత్ తదితరులు శ్రీరాములవారి పుణ్య అక్షింతలను నెత్తిన పెట్టుకొని గ్రామంలో భాజా భజంత్రీల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీరాముల వారి పవిత్ర అక్షింతలను తాకడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.



# నడ్డి విరుస్తున్న వడ్డి వ్యాపారం

-ఫైనాన్స్ దందాని అరికట్టేదెవరు...?
-బోథ్ నియోజకవర్గంలో జోరుగా ఫైనాన్స్ వ్యాపారం
-ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ ఫైనాన్స్ దందా
-చిట్టి వ్యాపారాలతో చితికి పోతున్న అమాయక ప్రజలు
-దూరప్రాంతాల నుంచి వచ్చి రాత్రుల్లో ఫైనాన్స్ వసూళ్లు
-చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

ఆదిలాబాద్ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ ,

అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని కొందరు ఫైనాన్స్, దట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అమాయక ప్రజల నుండి అధిక వడ్డీలు వసూలు చేసి ఫైనాన్స్, చిట్టి వ్యాపారులు కాసులు దండుకుంటున్నారు. ఈ బిజినెస్ బహిరంగంగా జరుగుతున్న కూడా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో సత్వర విమర్శలు నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, గుడిహత్నూర్ కేంద్రాలుగా ఈ అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కూరుకపోయేది. మధ్యతరగతి కుటుంబాలే అధికంగా ఉన్నాయి. విరు వ్యాపారులు సైతం తమ వ్యాపారాలకు ఫైనాన్సర్ల నుండి అప్పులు తీసుకుని చిక్కులు తెర్చుకుంటున్నారు. ప్రజల అవసరాలను అణువుగా మలుచుకుని ఫైనాన్స్, చిట్టి వ్యాపారాన్ని నిర్వాహకులు దర్జాగా సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఫైనాన్స్ వ్యాపారం.. మండలాలోని కొందరు వ్యక్తులే కాకుండా, సుదూర ప్రాంతాల నుండి వచ్చి కొందరు ఈ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తునారు. ఈ బాచాలు ఉంచడంతో ఈ వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఫైనాన్ఛర్లు ప్రజల నుండి అధిక వడ్డీని ముక్కు పిండి మరి వసూల్ చేస్తున్నారు. ఈ వ్యాపారులకు అడ్డు చెప్పేవారు ఎవరు లేకపోవడంతో తను ఇష్ట రాజ్యమే కొనసాగుతోంది. కొందరు



ఫైనాన్స్ వాళ్ళు సుదూర ప్రాంతాల నుండి బైకుల పైన, కార్లలో వచ్చి గ్రామాలలో ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.

## డైలీ, వీక్లీ అంటూ అధిక వడ్డీ వసూల్..

డైలీ, వారాంతరపు ఫైనాన్సుల పేరిట ఐదు నుండి పది శాతం వడ్డీ వసూలు చేస్తూ కట్టాగా వ్యాపాదాన్ని కొనసాగిస్తున్నారు. బట్టి ఫైనాన్స్ వ్యాపారాన్ని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా ఉండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీరు వ్యాపారుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ నడిపే వారి అగడాలు తట్టుకోలేక చిరు వ్యాపారులు రోడ్డున పదాల్సిన పరిస్థితులు కూడా నెలకొంది. లోకల్ ఫైనాన్స్ వారీ కాకుండా దూర ప్రాంతాల నుంచి బోథ్ నియోజకవర్గ రేంద్రంతో పాటు, ఇచ్చోడ గుడిహతనూర్, మండలాల లోని వివిధ గ్రామాల్లో రాత్రుల్లో వచ్చి ఫైనాన్స్ డబ్బులు వసూలు చేసుకుంటూ వెళ్తున్నారు. ఇంత బహిర్గతంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్,చిట్టి వ్యాపారాలు నడుపుతూ అమాయకులను దోచుకుంటున్న ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**ఆదిలాబాద్ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్,**


తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాద్యులు ఆడే గజేందర్ అన్నారు. సోమవారం తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో ఆడే గజేంద్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ గంధం తిరుపతి, ఉస్మాన్ తోపాటు బిఆరెస్ ,పార్టీ నుండి రెండు మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో అన్ని రంగాల్లో అభివృద్ధి, జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, వైస్ ఎంపిపి మాధవ్,వారితో పాటు ఎంపిటిసిలు రమేష్ రెడ్డి, వెంకన్న యాదవ్, రమేష్, సర్పంచ్ గంగారాం,మాజీ సర్పంచ్ లస్మన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, ఎస్సి సెల్ అధ్యక్షులు అశోక్, లోక ప్రవీణ్ రెడ్డి,గాజుల సాంబశివ్, దుస నర్సింహులు, ఈశ్వర్ రెడ్డి, వెంకన్న, గంగాధర్, సంతోష్, పండరి, సల్ల దేవన్నా గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# శిరిడీ సాయి బాబా ఆలయాన్ని సందర్శించిన-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ ,**

మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సద్గురు శ్రీ సాయినాథుని ఆలయం శిరిడీ సాయి బాబాను సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకొని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. బిఆరెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్,పూర్తిస్థాయిలో కోలుకొని ప్రజలు మరిన్ని సేవలు చేయాలని కోరుకున్నారు. అదే బోథ్ నియోజకవర్గ ప్రజలు అంత అయుఆరోగ్య సుఖ శాంతులతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.



# మంత్రికి స్వాగతం పలికిన భోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్

**నేరడిగొండ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా వెళ్తున్న క్రమంలో నేరడిగొండ మండలంలోని రోల్ మామడ, టోల్ ప్లాజా వద్ద భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాద్యులు ఆడే గజేందర్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ను పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,ఈనెల 28 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను,ప్రజలకు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తుందని, ఇందుకు గ్రామస్థాయిలో ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజలకు ఉద్యోగులకు అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాధపూర్ గ్రామ సర్పంచ్.



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పై ప్రజలలో అపూర్వ స్పందన ఉందని అందుకే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల మాజీ కన్వీనర్, ప్రస్తుతం మాదాపూర్ సర్పంచ్ మేహరజ్ అన్నారు. ఇచ్చోడ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆడే గజేందర్,నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పసుల చంటి,నియోజకవర్గ నాయకులు ప్రఫూల్ చందర్ రెడ్డి,కుర్మే మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బద్దం పోతారెడ్డి, కపిల్ జాదవ్, సుభాష్, శ్రీకాంత్, ఇట్టేడి రాజు రెడ్డి,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల కోసం కృషి చేస్తుంది

-ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్, డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండలంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఫాస్టర్లకు నెలకు 12వేల ఇస్తామన్నారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం ఎజెండాగా పని చెయ్యాలి

**.. సీపీఎం జిల్లా ప్లీనంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు యస్. వీరయ్య పిలుపు**

**ఆసిఫాబాద్ ప్రతినిది ,25 డిసెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

భారత కమ్యునిస్టు పార్టీ ( మార్క్సిస్టు) జిల్లా ప్లినం సమావేశం ఆసిఫాబాద్ పట్టణంలోని రోజ్ గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యస్. వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటయిన కొత్త ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వీటి అమలుకు క్రింది స్థాయిలో పార్టీ సభ్యులు పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. జిల్లా లో కుమురంభీం ప్రాజెక్ట్ కాలువలు పూర్తికాక ముందే ప్రాజెక్ట్ కూలిపోతుందని అన్నారు. తుమ్మిడేటి వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.. జగన్నాథపూర్ ప్రాజెక్ట్ కూడ పూర్తి చెయ్యాలని కోరారు. జిల్లాలో గత ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రారంభించినప్పటికి టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్‌ను భర్తి చెయ్యలేదని, అదేవిదంగా జిల్లా కేంద్ర ఆసుపత్రితో పాటు, జిల్లాలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు లేని పరిస్థితి ఉంది. జిల్లాలో రోడ్లు కూడ అస్తవ్యస్థంగా ఉన్నాయని, కొత్త ప్రభుత్వం, నూతన ఎమ్మెల్యేలు అటుగా కృషి చేయాలని,పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం ఎజెండాగా పని చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు




రవికుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తిక్, ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్ కుమార్,జే రాజేందర్, దుర్గం రాజ్ కుమార్, పార్టీ నాయకులు జాడి మల్లయ్య, టికానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊర కుక్కల దాడిలో మహిళకు గాయాలు



**బెజ్జూర్,25 డిసెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన సద్మేక సుకృబాయి అనే మహిళ ఊర కుక్కల దాడిలో సోమవారం తీవ్ర గాయాలపాలైంది.పత్తి తీయడానికి చేనుకు వెళ్తుండగా రోడ్డు పక్కన ఉన్న ఊరకుక్క ఒక్కసారిగా ఆమెపై దూకి గాయపరిచింది.ఈ ఘటనలో ఆమె రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.ఆమె అరుపులు విన్న స్థానికులు కుక్కను వారించారు.కుటుంబీకులు ఆమెను బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ తో కాగజ్ నగర్ కు తీసుకెళ్లారు.అనంతరం అక్కడినుండి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.మండలంలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండడంతో మండలంలోని వృద్ధులు చిన్నపిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లాలంటేనే చంపుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఊర కుక్కల బెడద నుండి తమను కాపాడాలని మండల వాసులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే

**లోకేశ్వరం,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం గడ్ చందా గ్రామంలో బిజెపి కార్యకర్త డి.దేవేందర్ మాతృ మూర్తి, అదే గ్రామానికి చెందిన కాసు సంతోష్ తండ్రీ ఇటీవలే అకస్మాత్తుగా మరణించారు.విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు.వీరితో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,బిజెపి కార్యకర్తలు ఉన్నారు.



# బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ముధోల్ ఎమ్మెల్యే

**కుబీర్,డిసెంబర్ 25 ,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని చాత గ్రామం నుండి వీరేగాం గ్రామం వరకు వరకు 4 కోట్ల19 లక్షల నిధులతో 7 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ భూమి పూజ కార్యక్రమ పనులను ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి రహదారి నిర్మాణం సరిగ్గా లేక అవస్థలు పడుతున్న ప్రజలకు తిప్పలు తప్పనున్నాయని తొలి పాఠం. నాణ్యత లో రాజీపడకుండా పనులు నిర్వహించాలని ఆం&బి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,పదాధికారులు,ఆర్&బి అధికారులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# డాక్టర్ సమయానికి లేక ఇబ్బందులు పడ్డ నిండు గర్భిణీ

**- ఆలస్యంగా వచ్చిన డాక్టరు**

**- పండుగ పూట డాక్టర్ సెలవులో ఉన్నాడని సిబ్బంది**


**నేరడిగొండ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి ఆసుపత్రిలో వైద్యుడు, స్టాప్ నర్స్ లేక పురిటి నొప్పులతో వచ్చిన నిండు గర్భిణీ,తీవ్ర ఇబ్బందులు పడింది,వివరాల్లోకి వెళితే మండలంలోని పట్ పటి, తాండకు చెందిన మీనాక్షి జాదవ్ గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతూ,అంబులెన్స్ ద్వారా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది, అయితే సమయానికి వైద్యుడు,స్టాప్ నర్స్ అందుబాటులో లేక పోవడంతో మినాక్షి కుటుంబ సభ్యులు,ఆందోళన చెందారు. కొద్దిసేపటికి స్టాఫ్ నర్స్ వచ్చి వైద్య పరీక్షలు జరిపి ప్రసవ గదిలోకి తీసుకెళ్లాడు. అప్పటికి వైద్యుడు అందుబాటులో లేక పోవడంతో, కంగారు పడ్డ బంధువులు వైద్యుడు లెకుంటే రిమ్స్ కు తరలించాలని సిబ్బంది ముందర



వేడుకున్నారు.డాక్టర్ గురించి ఆరా తీయగా పండుగ ఉంది, డాక్టర్ రాలేదని సిబ్బంది జవాబు ఇచ్చారు.అక్కడి విలేకరి చేరుకున్న అన్న విషయం తెలుసుకున్న, డాక్టర్ ఆసుపత్రికి చేరుకున్నాడు.ఆది చూసిన పలువురు డాక్టర్, సారు ఇదేం తీరు అని అనుకుంటున్నారు.





సూర్య

మంగళవారం,26 డిసెంబర్ 2023

## భైంసాలో ఘనంగా అటల్ బిహారి వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**భైంసా,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఎస్ఎస్ కాటన్ ఫ్యాక్టరీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతిని,సుపరిపాలన దినోత్సవ వేడుకలుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ అడుగు జాడల్లో నడుస్తూ జాతీయ భావం,దేశ భక్తిని నిజజీవితంలో అలవరచుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి భైంసా పట్టణ అధ్యక్షులు మల్లేష్,భారతీయ జనతా పార్టీ పదాధికారులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్డి(బి)గ్రామంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**కుబీర్,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామంలో సోమవారం భారత మాజి ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ బిజెపి అధ్యక్షులు డాక్టర్ సునుగురు పోశెట్టి మాట్లాడుతూ వాజ్ పేయ్ నీతి,నిజాయితీ అనే విలువలకు కట్టుబడి ప్రధానిగా గొప్ప ఖ్యాతిని గడిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

**భైంసా,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో ఇటీవలే గ్యాస్ సిలిండర్ పేలి ఒక ఇల్లు దగ్ధం కాగా ఒక మహిళ మృతి చెందడం జరిగింది.సోమవారం భైంసా పట్టణానికి చెందిన తూమోల్ల ముత్తన్న సేవాసమితి అధ్యక్షులు తూమోల్ల దత్త్రాత్రి బాధిత కుటుంబానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోలాంకి భీమ్ రావు,పురస్తు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణలు కాంట్రాక్టీకరణలు తప్ప కార్మికులకు చేసింది ఏమిలేదు

## హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య

**శ్రీరాంపూర్, డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

ఎర్రజెండా ముసుగులో వ్యాపారాలు,కార్మికులకు సస్పెండ్లు, డిస్మిస్లు, కాంట్రాక్టీకరణలు తప్ప ఏఐటీయూసీ కార్మికులకు చేసింది ఏంలేదని, ప్రైవేటీకరణకు ఆజ్యం పోసింది ఐఎన్టియుసి అని, రెండు సంఘాలకు ఓటు అడిగే హక్కు లేదని హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరవైదు సంవత్సరాలుగా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించని సంఘాలు ఇపుడు హామీల మీద హామీలు ఇస్తూ కార్మికులను ప్రలోభాలకు గురిచేస్తూ ఉన్నాయి అని అన్నారు. కొత్తగూడెం నుండి గోలేటి వరకు ఉన్న సింగరేణి హాస్పిటల్లో కనీసం నిపుణులైన వైద్యులు కూడా లేరని,ఎస్టిటిపి లో 610 జిఒ ప్రకారం 80 శాతం స్థానికులకు యాజమాన్యం ద్వార ఉద్యోగాలు కల్పించలేని ఏఐటీయూసీ,ఐఎన్టియుసి, టీబీజీకేఎస్ సంఘాలు పైరవీలు తప్ప కార్మికుల పక్షాన ఏనాడు పోరాడింది లేదని అన్నారు. సంస్థ పరిరక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రలోభాలకు లొంగకుండా హెచ్ఎంఎస్ తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ వి.




అనిల్ రెడ్డి, సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కామెర గట్టయ్య, కో కన్వీనర్ గోపాల్, దుర్గం లక్ష్మణ్, పి. నరసయ్య, పెద్దన్న, అశోక్, సాయి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, యువ నాయకుడు తుల అనిల్ కుమార్, వెనంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత కార్మికులకు పెన్షన్ పెంచండి

**-సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య**

**శ్రీరాంపూర్, డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో 1998 నుంచి ఇప్పటివరకు అంటే గత 25 సంవత్సరాలుగా పెన్షన్ పెంచలేదని సింగరేణి విశ్రాంత కార్మిక




సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య నస్పూర్ ప్రెస్ క్లబ్ లోఈరోజు బహిరంగ లేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి తక్కువ పెన్షన్ పొందుతున్న అర్హులైన సింగరేణి విశ్రాంతి కార్మికులకు కనీస వేతనము రూ 10000 నుంచి రూ 15000 చేయాలని, ఆసరా పెన్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని కోరారు. సొంత ఇల్లు లేని కార్మికులకు 200 గజాల స్థలాన్ని, వడ్డీ లేని 15 లక్షలు ఇవ్వాలి అన్నారు. 1998 పథకంలో ఉన్న అన్ని నిబంధనలు రివ్యూ చేసి కరువు బత్యంతో కూడిన కోల్ మెన్ పెన్షన్ పెంపుదలకు కృషి చేయాలి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి కరువు బత్యంతో కూడిన పెన్షన్ ను విశ్రాంతి కార్మికులకు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని కోరడం జరిగింది. సింగరేణి విశ్రాంతి ఉద్యోగులకు నెలవారి మందులు సింగరేణి హాస్పిటల్ తో పాటు ఇతర ప్రాంతాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర ప్రాంతాలలో సింగరేణి డిస్పెన్సరీ లను ఏర్పాటుచేసి నెలవారీగా మందులు ఇచ్చే ఏర్పాటు చేయాలి.సి పి ఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డు ద్వారా ఇప్పుడు ఇస్తున్న రూ ఎనిమిది లక్షల నుంచి రూ 25 లక్షలకు పెంచి అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా, దేశవ్యాప్తంగా అన్నిహాస్పిటల్లో, అందించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంజయ్య, తిరుపతిరావు, కైలాస రవీందర్ రావు, బి రాజిరెడ్డి, ఆడిచర్ల రాజేశం, గోపతి లక్ష్మణ్, బి కృష్ణ, రాజన్న గౌడ్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ద్వారానే ఆత్మ రక్షణ..కరాటే మాస్టర్ రాజమల్లు

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

కరాటే ద్వారానే ఆత్మ రక్షణ సాధ్యమౌతుందని కరాటే మాస్టర్ రాజమల్లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గురునానక్ గార్డెన్ లో విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మారుతున్న సమాజ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు దృష్ట్యా ఫిట్ నెస్ చాలా అవసరమన్నారు. కరాటే శారీరక ఫిట్ నెస్ తో పాటు మానసిక ఫిట్ నెస్ ను అందిస్తుందన్నారు. తమ పిల్లలకు కరాటే నేర్పలేకునే తల్లిదండ్రులు పూర్తి వివరాలకు 9866906159 నెంబర్ ను సంప్రదించలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం, 26 డిసెంబర్ 2023

# ఘరానా మోసం చేసిన మధ్యప్రదేశ్ కి చెందిన నలుగురు వ్యక్తులు

- తెల్ల పేపర్ నీ నోట్లుగా మారుస్తాం అంటూ కుచ్చు టోపీ
- ఆదివాసీనీ బురిడీ కొట్టించి 3 లక్ష లు కాజేసిన వైనం
- అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ఘటన
- చాక చక్యంగా పట్టుకున్న ఇచ్చోడ సిఐ సిరి కొండ ఎస్ఐలు
- బొలెరో వాహనం,తోపాటు 2 బైకులు,4 సెల్ ఫోన్లు 210000 నగదు స్వాధీనం



**ఆదిలాబాద్ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

తెల్ల పేపర్ ను నోట్లు గా మారుస్తామని మాయ మాటలు చెప్పి ఆదివాసి గిరిజనుడికి మూడు లక్షల రూపాయల కుచ్చుటోపి వేసిన ఘటన సిరికొండ మండలంలోని రాజంపేటలో వెలుగు చూసింది. విషయం తెలుసుకున్న పోలీసులు, చాకచక్యంగా వ్యవహరించి,అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నారు. వారి వద్ద, బొలెరో వాహనం తో పాటు రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు,రెండు లక్షల పదివేల, రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి ఘటనపై సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి నాగేందర్ వివరాలను, విలేకరుల ముందు వెల్లడించారు. అంతరాష్ట్ర మధ్యప్రదేశ్,కు చెందిన పర్మల్ గోండు,పవార్ దేవి గోండు,రణవీర్ గోండు, సలాం సింగ్ గోండు, అనే నలుగురు వ్యక్తులు, వీరు చీరాల వ్యాపారం,చద్దర్ల వ్యాపారం అంటూ జిలా వ్యాప్తంగా గ్రామాల్లో తిరుగుతుంటారని సూచించారు, అదే క్రమంలో సిరికొండ మండలం రాజాంపేటకు చెందిన, పెందుర్ జంగు,అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్నారు.జంగు ఇంటికెళ్లిన దొంగల ముఠా, వారికి సంతానం లేదని తెలుసుకొని అతని బలహీనతను కనుకొన్నారు,మాకు తెలిసిన మహారరాజు ఉన్నాడు. అతని దగ్గరికి వెళితే మీకు పిల్లలు పుడతారు,అని నమ్మించి మూడు లక్షల వరకు ఖర్చు అవుతున్నట్లు నమ్మించి,అక్కడి తీసుకెళ్లారు. మాట మలిపిన దొంగలు, మా దగ్గర కొన్ని కెమికల్స్ ఉన్నాయి అందులో,తెల్ల కాగితాలు వేసి తింపితే నోట్లు తయారు అవుతాయని నమ్మించారు.నమ్మిన జంగు వారికి మూడు లక్షలు అందజేసాడు,అనంతరం మోసపోయానని తెలుసుకొని, అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించాడు,విషయం తెలుసుకున్న సిఐ చంద్రశేఖర్ సిరికొండ ఎస్సై ఇచ్చోడ ఎస్సైలు చాక చక్యంగా వ్యవహరించి దొంగల ముఠాను పట్టుకొని వారిని అరెస్ట్ చేసారు.వారివద్ద ఉన్న సామగ్రి, నగదు వాహనాలు,సేలో ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.దొంగలను పట్టుకున్న పోలీసు అధికారులను,అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల చెప్పే మాటలకు ప్రజలు మోసపోవద్దని,ఈ సందర్భంగా డీఎస్పీ సూచించారు.






# కేంద్రాన్ని ఒప్పించి మాలిలకు ఎస్టీ హోదా ఇప్పించండి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కోరిన మాలి సంఘం నేతలు

**ఆదిలాబాద్ డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్,**



మాలిలకు ఎస్టీ హోదా బిల్లు అసెంబ్లీలో తీర్మానం పాసై కేంద్రానికి పంపి పది నెలలు పూర్తయిందని అది ఇంతవరకు కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని గతంలో ఇచ్చిన మాట ప్రకారం కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యేలా చూసి మాలీలకు ఎస్టీ హోదా ఇప్పించాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం నేతలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పాయల్ శంకర్ నివాసంలో ఆయన్ని కలిసి విన్నవించారు. సోమవారం మాలి సంఘం నేతలు నూతనంగా ఎన్నికై ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్ ను శాలువా, పూల బోకేతో సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే సంఘ నేతలతో కలిసి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా మాలికులస్తులు ఎస్టీ హోదా కోసం అనేక పోరాటాలు చేశారని,ఆ పోరాటాలను గమనించిన గత ప్రభుత్వం ఫిబ్రవరి 2023న అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపడం జరిగిందని సూచించారు. మాలీల ఎస్టీ హోదా బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని కావున కేంద్రాన్ని ఒప్పించి దాన్ని వెంటనే పార్లమెంట్లో ఆమోదింప చేసి మాలీలకు ఎస్టీ హోదా కల్పించి సామాజిక న్యాయం అందించాలని కోరారు. ఆర్థిక, సామాజిక, విద్యా,ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన మాలీ కులస్తులకు ఎస్టీ హోదా కల్పన తోటే న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో మాలి మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న సేండే, మాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్,అంబేకర్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ ప్రధాన్, జిల్లా పటేల్ సంఘం అధ్యక్షులు గంగారాం శేండే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్ రావు, డోలే కార్యవర్గ సభ్యులు సుభాష్ శేండే, శ్రీను ఆచారి, జయ రామ్ చౌదరి, గజానన్ ముహుర్లే తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

## కార్పొరేట్ ఏరియా జిఎం సేఫ్టీ గురువయ్య

**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**




ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరి సమిష్టి కృషి అవసరమని కార్పొరేట్ ఏరియా జిఎం సేఫ్టీ గురువయ్య అన్నారు. సోమవారం మందమర్రి జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేట్ ఏరియా జిఎం సేఫ్టీ గురువయ్య, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ ఎజిఎం కేహెచ్ఎన్ గుప్తా లు పాల్గొని మందమర్రి ఏరియాలోని అన్ని గనులకు సంబంధించి తీసుకోవలసిన రక్షణ చర్యలపై సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ ఎం.రవీందర్, డీజీఎం ఐఈడి రాజన్న, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్, అన్ని గనుల మేనేజర్లు, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఎమ్మెల్యేకు విన్నపం

**కుబీర్,డిసెంబరు 25,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్



చైర్మన్ సాప పండరి గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు.అందులో భాగంగానే కుబీర్ మండల కేంద్రంలోని ఆబాదిలో ఉన్న ఇండ్లపై ప్రమాదకరంగా మారిన 11 కెవి విద్యుత్ తీగలను అధికారులతో మాట్లాడి తొలగించవలసిందిగా ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధోల్ ఎమ్మెల్యే తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి విద్యుత్ అధికారులకు చెప్పి విద్యుత్ తీగలను తొలగిస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు. వీరితోపాటు గ్రామస్తులు పుప్పాల సుభాష్,ఎన్నిల నాగేందర్,కందూర్ కనకయ్య,ఆబాది బాధితులు పాల్గొన్నారు.

# సాంఘిక బహిష్కరణ చేసిన వీడీసీ సభ్యులపై కేసు నమోదు

**లోకేశ్వరం,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**




లోకేశ్వరం మండలం పిప్రి గ్రామానికి చెందిన పీసరి నరేష్ గౌడ్ కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణకు గురిచేసిన 4గురు వీడిసి సభ్యులపై కేసు నమోదు చేసినట్లు లోకేశ్వరం మండలం ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా కుల,సాంఘిక బహిష్కరణకు పాల్పడినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా సీతక్క



**నిర్మల్ ,డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఎమ్మెల్యే సీతక్కను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులు, ఆదివాసీలు ఎక్కువగా ఉండడంతో, వారితో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణంగా, ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు శాంతి కుమారి తెలిపారు. ఈ జిల్లాతో ఆమెకు ఎంతో సంబంధం ఉందన్నారు.

## మధ్యలోనే ఆగిపోయిన అధ్వానంగా మారిన రోడ్డు

**నిర్మల్ ,డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న రోడ్డు పూర్తిగా కంకర తేలి అధ్వానంగా మారింది. గాయత్రి టౌన్ షిప్, శాంతినగర్, సోఫీనగర్, వెంకటాపూర్ తదితర ప్రాంతాలకు ఇది ప్రధాన మార్గం. అయితే ఈ మార్గం వెంట నిత్యం వందల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఆ దారి ఇలా అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు చెబుతున్నారు. కావున అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 99వ జయంతి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి 99 వ జయంతి సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగినది, అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 25 రోజున సుపరిపాలన దినోత్సవం గా జరుపుకోవాలని గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని అంత్యోదయ వర్గాలకు న్యాయం జరిగేటట్టు చూడాలని వాజ్పేయి కలలుగన్న ఆశయాన్ని మనమందరం కూడా స్ఫూర్తిగ తీసుకోవాలని బిజెపి కార్యకర్తలు అందరిని కోరడం జరుగుతుంది అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి ఆర్మూల పోశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు మాసు సత్యనారాయణ, . ఐటీ సెల్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి వేముల అశోక్. బిజెపి సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాకూర్ ధన్సింగ్. కుమ్మరి మల్లన్న. రాంటేంకి ఉష అన్న. దండు రాజేందర్. వైద్య శ్రీనివాస్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఓరుగంటి సాయి. బద్రి సతీష్. బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బంగారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అగ్గి మల్లన్న స్వామి పల్లకి సేవ

**సోన్, డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పురాతన ఆలయమైన అగ్గి మల్లన్న స్వామి జాతర వేడుకలను సోమవారం వైభవంగా ప్రారంభించారు. అగ్గి మల్లన్న స్వామి పల్లకి సేవను గ్రామంలో వి డి సి ఆధ్వర్యంలో వైభవంగా ఊరేగించారు. ఉదయం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్గి మల్లన్న ప్రతిమను పల్లకిలో గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం మహిళలు జాతర మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర వేడుకల్లో భాగంగా మంగళవారం అగ్గికుండల ఊరేగింపు ఉంటుందని వీడీసీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

**మందమర్రి టౌన్,**
**25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**







సింగరేణి అభివృద్ధికి, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపు జరగబోయే ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి గడియారం గుర్తుకు ఓటు వేసి కార్మికులు భారీ మెజార్టీతో గెలిపించాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కార్మికులను కోరారు. సోమవారంతో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఐఎన్టీయూసీ కార్మిక సంఘం నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే 5, కేకే ఓసి, జిఎం కార్యాలయం, ఎస్ అండ్ పీసి కార్యలయం, ఆర్కెపి ఓసి, ఆర్కేపి సిహెచ్పి, కాసిపేటలలో గనులలో ఐఎన్టీయూసీ ని గెలిపించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సింగరేణిని విస్మరించిందని కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. కేవలం సింగరేణి గత ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా మాత్రమే చూసిందని, వేలకోట్ల రూపాయల లాభాల్లో ఉన్న సింగరేణి గత ప్రభుత్వం నష్టాల్లోకి నెట్టిందని మండిపడ్డారు. సింగరేణిలో ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత ఐఎన్టియుసి సంఘానికి ఉన్నదని వివేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంపెల్లి సమ్మయ్య, రాజమౌళి, మిట్ట సూర్యనారాయణ, దేవి భూమయ్య, సోతుకు సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్, బండి సదానందం, గుడ్ల రమేష్, మంద తిరుమల్ రెడ్డి, కడారి జీవన్ కుమార్, ఓడ్నాల కొమురయ్య, టిఎన్టియుసి నాయకులు సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమక్షత్రియ నకాష్ సంఘం నూతన కార్యవర్గం

**నిర్మల్ ( డిసెంబర్ 25) సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సోమక్షత్రియ నకాష్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.సంఘ అధ్యక్షులుగా నాంపల్లి శివకుమార్, ప్రధానకార్యదర్శిగా రేచర్ల నర్సయ్య, కోశాధికారిగా నాంపల్లి వినోద్ ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఎన్నికైన సభ్యులను సంఘం ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



# 'ఏసు చూపిన ప్రేమమార్గాన్ని అనుసరించాలి'ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సూచించారు. మండలంలోని సోమగూడెం కల్వరి చర్చిలో నిర్వహిస్తున్న క్రీస్తు జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. క్రైస్తవ భక్తులకు, నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల ఆచారాలకు సమ ప్రాధాన్య తనిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు కులాలకు న్యాయం చేస్తుందని అన్నారు. అన్ని కులాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీలు మరియు ఆరు గ్యారెంటీలు తప్పకుండా ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో నుండి రెండు గ్యారంటీలు ఇప్పటికే పూర్తిగా అమలవుతున్నాయని రాబోయే కాలంలో మిగతా నాలుగు గ్యాలరీలు త్వరలో విధివిధానాలతో ప్రజలకు అందిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ ప్రజలు కాంగ్రెస్ నాయకులు బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు




# రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు డిసెంబర్ 30న

## కరపత్రాలను ఆవిష్కరించిన కళాకారులు

**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థుల్లో, ఔత్సాహిక కళాకారులల్లో దాగివున్న కళను వెలికతీసేందుకు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల్లో వివిధ జిల్లాల కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ కళాకారులు కోరారు. క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్వర్యంలో ఈనెల 30 న సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం కళా వేదికపై నిర్వహకులతో కలసి మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ విడుదల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడి పోతున్న కళలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేశ్, సీనియర్ డాన్స్ మాస్టర్స్ కొండపర్తి సది, ఉడుత సాగర్, క్రేజీ విజయ్, ఆసం కళ్యాణ్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# ఏసుప్రభువు. బోధనలు శాంతి. ప్రేమ సౌబ్రాతృత్వం సహనం

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

ఏసుప్రభువు. బోధనాలు శాంతి ప్రేమ. సౌబ్రాతృత్రం సహనం.క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ నిరంతరం కృషి చేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. సోమవారం అయన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చిలతో పాటు సీఎస్ఐ చర్చ్ లో క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఫాస్టర్ డేవిడ్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌబ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమన్నారు. మన రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. మత సామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా సాగుతుందన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీయం, అనుసరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, కౌన్సిలర్ లావుడ్యా సురేష్ నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరీప్,మండల అధ్యక్షుడు, పింగళి రమేష్,యూత్ అధ్యక్షుడు రందేని వెంకటేష్, ఎంపీపీ అన్నం చిన్నన్న మంగ, వైఎస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు అంకతి శ్రీనివాస్, కొ ఆప్షన్స్ సయ్యద్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెలి రాజు, మడిపెల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు నవాబు ఖాన్, గుత్తికొండ శ్రీధర్, అంకతి కిషన్, గోపె రమేష్,బోప్పు సతీష్, రమేష్, రాజు, ముక్రంజా, రాజలింగు, విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.





# పోస్టల్ ఇన్సూరెన్స్‌తో ఆర్ఎంపి ల కుటుంబాలకు భరోసా.కట్ల శ్రీనివాస్

**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

ఆర్ఎంపి పిఎంపీలకు పోస్టల్ ఇన్సూరెన్స్‌తో ఆర్ఎంపిల కుటుంబాలకు మేలు జరుగుతుందనే ఉదేశ్యంతో మందమర్రిలో ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టామని ప్రైవేట్ వైద్యుల సంఘం ప్రెసిడెంట్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మందమర్రి పట్టణంలోని ఆర్ఎంపి పిఎంపి లకు సోమవారం ప్రైవేట్ వైద్యుల సంగం ప్రెసిడెంట్ కట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎంపి పిఎంపీల సంఘ భవనంలో పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకన్న, కోశాధికారి ఎ లక్ష్మణ్, పోషం, రవికుమార్, మంద తిరుమల్ రెడ్డి, గాజుల శంకర్, అడ్డూరి సాంబమూర్తిలు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ సభ్యత్వం పొందారు.



# సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎంపీటీసీ మార మల్కవ్వ

**సోన్, అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించుటకు సోమవారం ఎంపీటీసీ మార మల్కవ్వ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మార మల్కవ్వ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో, 4.70 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులు ప్రారంభించామని అన్నారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి మమత,నాయకులు మార గంగారెడ్డి, మేకల అశోక్,యువరాజు,నాగరాజు, సాయిలు, ఉదయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇవాంకిడిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

**వాంకిడి(డిసెంబర్25) సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని చర్చ్ లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా ముందుగా చర్చ్ లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరిఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమలబాయి. జడ్పీటీసీ అజయ్ కుమార్. బీఆర్ఎస్ పార్టీ నాయకులు. చర్చ్ నిర్వాహకుడు ఉన్నారు.

## సాంఘిక బహిష్కరణ పై న్యాయ విచారణ జరిపించాలి

**లోకేశ్వరం,డిసెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన పీసరి నరేష్ గౌడ్ కుటుంబం పై జరిగిన కుల,గ్రామ బహిష్కరణపై న్యాయ విచారణ జరిపించాలని మానవ హక్కుల కమిటీ,బీసీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు సూర్యవంశి మాధవ్ రావు పటేల్,ప్రధాన కార్యదర్శి ఎంఏ వకిల్,బీసీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సుంకెట పోశెట్టి,ఎస్టి సంఘం నాయకులు బానావత్ గోవింద్,బహుజన ముక్తి పార్టి నాయకులు కాంబ్లే సూర్య కాంత్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్,తది తరులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరుపుతామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

**వాంకిడి(డిసెంబర్25) సూర్య మేజర్ న్యూస్:**

మండల నాయకులు సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసానికి వెళ్లి ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శాలువా కప్పి పీఏఎంసీ ఛైర్మన్ పెంటు సన్మానించారు. మండల అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ నేపాజీ.సరండి సర్పంచ్ దుర్గం కమలాకర్. పీఏఎంసీ కార్యదర్శి ఓమాజీ.సోసైటీ సభ్యులు దేవినేని గొల్ల. నాయకులు వనపర్తి సదాశివ్. బాపురావు తదితరులు ఉన్నారు.

## మిరాకిల్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు

**పెంబి డిసెంబర్ 26, సూర్య న్యూస్:**

ఏసుక్రీస్తు పుట్టినరోజును సందర్భంగా పెంబి మండల కేంద్రంలోని జీసస్ మిరాకిల్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు.ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థన చేసి క్రీస్తు పాటలతో ఆరాధన చేసారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకలో పాస్టర్ యేసుధాసు,భూమేష్, వరప్రసాద్, సాయి కిరణ్, శివకుమార్, సంతోష్, మహిళలు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ ఆశయాలను సాధించండి
## -ఘనంగా వాజ్ పేయి జయంతి

**బెల్లంపల్లి డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్,**

భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి అందరికీ ఆదర్శం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. వాజ్ పాయ్ 99 వ జయంతి వేడుకలను స్థానిక రాంజీ గోండు ఆవాసంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి నైతిక విలువలు కలిగిన రాజకీయం చేశారని అన్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, స్వామి, మోహన్, ఆకుల శంకర్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, మహిళా మోర్చ నాయకురాలు కమల, కళ్యాణి, రాంజీ గోండు ఆవాసం నిర్వహకులు లక్ష్మి నారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**నిర్మల్ ,డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం మేడిపెల్లి, సారంగాపూర్ మండలం ప్యారమూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ తో చర్చించి తక్షణమే బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయికి
## నివాళులర్పించినబి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ,డిసెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

భారత మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్బంగా నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంత భవనంలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ సభలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో వాజ్ పెయ్ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. దేశ అభివృద్ధికై వారు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.వాజ్ పేయ్ స్పూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజుకుమార్ రెడ్డి, నాగచారి,అయ్యన్న గారి భూమయ్య, రావుల రాంనాథ్, మల్లికార్జున్ రెడ్డి,మెడిసెమ్మ రాజు,అలివేలు మంగ రాజేందర్‌తో పాటు విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేయండి

### రామడుగు లక్ష్మణ్, సైలేంద్ర సత్యనారాయణ




**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణకు, సంస్థ మనుగడ సాధించాలంటే జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బ్రాంచ్ సెక్రటరీ సైలేంద్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారంతో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం ముగిస్తుండటంతో ఏఐటీయూసీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సోమవారం మందమరి ఏరియా వర్క్ షాప్, కేకే 5 గనిలో ఏఐటియుసి జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వారా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడాలన్న, సంస్థలో అవినీతి లేకుండా ఉండాలన్నా గుర్తింపు సంఘం ఎన్నికల్లో చుక్క గుర్తుకు ఓటేసి గెలిపించాలని కార్మికులను కోరారు. సింగరేణిలో అమలవుతున్న హక్కులన్నీ సాధించిన ఘనత ఏఐటీయుసీదని, కార్మికుల కష్టాలలో పాలు పంచుకోని ప్రభుత్వ అనుబంధ ఐఎన్టియుసి సంఘాన్ని గెలిపిస్తే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకరంగా మారుతుందని, రేపు జరగబోయే ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిస్తే కార్మికులు గెలిచినట్టేనని అన్నారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్లకు సంబంధించిన నాయకులు కార్మికులు ఏఐటీయూసీ లో చేరిన వారికి రామడుగు లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ఏఐటీయూసీ కండువాలు వేసి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, కేకే 5 జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పిట్ సెక్రటరీ దేవసాని సాంబయ్య, బానోత్ నాగేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి శర్మ యూనియన్ నాయకులు పారి పెల్లి రాజేశం, కనుకయ్య తిరుపతి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ఖని మైన్ పై
## ప్రచారంలో హెచ్ ఎం ఎస్ శ్రేణులు

**బెల్లంపల్లి డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణికంపెనీలో ఈ నెల 27న జరగబోయే గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో హెచ్ఎంఎస్ కార్మిక సంఘం విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తుంది ప్రచారంలో భాగంగా సోమవారం శాంతి కని గనిపైన నిర్వహించిన ద్వార సమావేశంలో హెచ్ఎంఎస్ తో పాటు మద్దతుగా నిలిచిన తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులంతా పెద్ద సంఖ్యలో కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్న తీరు శాంతి కని గనిపైన నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారం నిర్వహించారు యువ కార్మికులంతా వాస్తవాలను గ్రహించి అవినీతిలో మునిగితేలుతున్న కార్మిక సంఘాలను తిప్పి కొట్టి కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న హెచ్ఎంఎస్ ను గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు నీరటి రాజన్న హెచ్ఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెల్ది సుదర్శన్ కేంద్ర కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరెడ్డి ఏరియా కార్యదర్శి కె నవీన్ కుమార్ ఫిట్ కార్యదర్శి నీరటి కార్తీక్ సాదక్ అలీ చంద్రశేఖర్ జగదీష్ రాజ్ కుమార్ బుంగ సురేందర్ గొల్ల అంజన్న మహేష్ రమేష్ నగేష్ జ్ఞానేశ్వర్ రవి శంకర్ ఎండి పాషా జీ తిరుపతి సుమన్ సంతోష్ ఇంకా సుమన్ సంతోష్ శ్రీనివాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మందమర్రి టౌన్, 25 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

దేవుడు మానవ రూపంలో మానవ జాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చాడన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని, అదే క్రిస్మస్ పండుగకు ప్రధాన ఉద్దేశమని సియస్ఐ చర్చ్ ఫాదర్ రెవ.జెర్మియా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ భూమి మీద 195 దేశాలు ఉండగా సుమారు 182 దేశాలలో శాంతిదూత ఏసుక్రీస్తు జన్మ దినోత్సవం రోజున అత్యంత ప్రాధాన్యత కలిగిన అతిపెద్ద క్రిస్మస్ పండుగ సందర్బంగా మందమర్రి పట్టణంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం వేకువ జామున నాలుగు గంటల నుండి చర్చిల్లో కరుణామయుడైన ఏసు ప్రభువుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయనను స్తుతిస్తూ సామూహికంగా భక్తి గీతాలు ఆలపించారు. శాంతిదూత క్రీస్తూ జన వృత్తాంతాన్ని భక్తుల కళ్లకు కట్టేలా చర్చిల్లో వెదురు కర్రలతో పశువుల పాకను ఏర్పాటు చేసి అందులో నక్షత్రాలను వేలాడదీసి అందంగా అలంకరించారు. చిన్నారులు వేసిన క్రిస్మస్ తాత వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. సర్వ మానవాళి యేసు చూపిన శాంతి మార్గంలో నడవాలని పట్టణంలోని సియస్ఐ చర్చ్ ఫాదర్ రెవ.జెర్మియా ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.